క్లుప్తంగా

ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి



మాట్లాడుతున్న అధికారులు

భీంపూర్: గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఎంపీడీవో గోపాలకష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతీ గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, గిరిజన యువత, మహిళలు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి



ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తున్న మాస్టర్ ట్రైనర్లు

నేరడిగొండ: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నోడల్ అధికారి, ఎంపీడీవో శేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి అభియాన్– జన జాతీయ గ్రామ ఉత్కృష్ట అభియాన్‌లో భాగంగా మండలంలోని అన్ని విభాగాల ఉద్యోగులకు బుధవారం ఒకరోజు శిక్షణ నిర్వహించారు. మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన, వేగవంతమైన అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్టర్ ట్రైనర్లు గ్రూప్ యాక్టివిటీలు, ప్రొజెక్టర్ ద్వారా కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. శిక్షణలో విద్యా, అటవీ, పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే ఆది కర్మయోగి అభియాన్



మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాసింగ్

నార్నూర్: ఏజెన్సీ గిరిజనుల అభివృద్ధి కోసమే ఆది కర్మయోగి అభియాన్ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఎంపీడీవో గంగాసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవనశైలి పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయన్నారు. గిరిజన గ్రా మాల్లో మౌలిక వసతులు కల్పించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాడి రాజలింగు, ఎంపీవో సాయిప్రసాద్, ట్రైనర్ వసంత్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

మిషన్ శక్తిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కృష్ణవేణి

ఉట్నూర్‌రూరల్: మిషన్ శక్తి– సంకల్ప్ (హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్), స్త్రీ, శిశు, వికలాంగులు – సీనియర్ సిటీజన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కేబీ ప్రాంగణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి, కోటేశ్వరలు మహిళా కేంద్రీకృత అంశాలు, హెల్ప్‌లైన్ నంబర్లు, సఖీ కేంద్రం, శక్తి సదన్, సఖీ నివాస్ గురించి వివరించారు. కార్యక్రమంలో శిక్షణ సంస్థ డైరెక్టర్, శిక్షకురాలు, యువతులు పాల్గొన్నారు.

'కాళేశ్వరంపై నివేదికతో బీఆర్‌ఎస్‌కు వణుకు'



మాట్లాడుతున్న ఫైజుల్లాఖాన్

బేల: కాళేశ్వరంపై నివేదికతో బీఆర్‌ఎస్‌కు వణుకు పుట్టిందని మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని ఆందోళనలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సవాపురే విలాస్, మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, సామ రూపేష్‌రెడ్డి, వాంఖడే వామన్, కన్యరాజు, సంజయ్, తాక్రే సాగర్, కిషన్ పాల్గొన్నారు.

దారి కష్టాలు తప్పేదెప్పుడు?

- తరచూ కోతకు గురవుతున్న వంతెనలు
- శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న ప్రజలు



అంకోలి సమీపంలోని వంతెన వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

ఆదిలాబాద్‌రూరల్: వర్షాకాలంలో మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు వరద దాటికి కోతకు గురవుతున్నాయి. దీంతో ఆయా రోడ్డు గుండా ప్రయాణించే పలు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అయితే అధికారులు మాత్రం మట్టి, బండరాళ్లు వేసి తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలలోని వంతెనలు కూడా కోతకు గురైన సందర్భాలున్నాయి.

కోతకు గురవుతున్న వంతెనలు..

వాగులు ఉప్పొంగి మండలంలోని చించుఘాట్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలోని అంకోలి సమీపంలోని వంతెన, ఖండాల నుంచి చిచ్‌ధరి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలోని వంతెన, ధర్‌లొద్దీ, కొత్తూర్ గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలలోని వంతెనలు కోతకు గురయ్యాయి. ఆ సమయంలో రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా అధికారులు మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పదే పదే మరమ్మతులు చేపట్టే బదులు అధికారులు, ప్రభుత్వం శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

తాత్కాలిక మరమ్మతులకు ప్రతిపాదనలు..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన వంతెనల సమీపంలో తాత్కాలిక మరమ్మతుల కోసం రూ. 35 లక్షలు అవసరం ఉంటుందని మండల ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గత రెండు రోజుల కిందట ప్రభుత్వం జిల్లాకు వివిధ మరమ్మతులు చేపట్టేందుకు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందులో మండలంలోని వివిధ చోట్ల మరమ్మతులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తారో? లేదో? అని రెండు రోజుల్లో తెలిసే అవకాశం ఉంది. శాశ్వతంగా మరమ్మతులు చేపట్టేందుకు సుమారు రూ. 7 కోట్ల వరకు నిధులు అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పలు చోట్ల వంతెనలు కోతకు గురయ్యాయి. వాటి తాత్కాలిక మరమ్మతుల కోసం రూ. 35 లక్షలు అవసరం ఉంటుందని ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రస్తుతమైతే రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించాం.

– సంతోష్, ఏఈ, పంచాయతీరాజ్

పట్నం నుంచి బోథ్‌కు వచ్చేదెలా?

- రద్దయిన బస్సు సర్వీస్
- నిర్మల్‌లోనే వేచి ఉండాల్సిన పరిస్థితి
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



హైదరాబాద్ నుంచి బోథ్ నడిచిన బస్సు (ఫైల్)

బోథ్: బోథ్ పేరుకే నియోజకవర్గ కేంద్రం. కానీ హైదరాబాద్ నుంచి బస్సు మాత్రం రాదు. రాజధాని నుంచి బస్సు సౌకర్యం లేని ఏకైక నియోజకవర్గంగా బోథ్ నిలిచిపోతోంది. ఆర్టీసీ అధికారులు లాభార్జనే ధ్యేయంగా చూస్తున్నారే తప్పా, సేవలు అందించాలని అనుకోవడం లేదు. గతంలో హైదరాబాద్– బోథ్ బస్సు సర్వీసు ఉండగా, గత కొంత కాలంగా బస్సును నిలిపివేతతో ప్రయాణికుల కష్టాలు అరణ్య రోదనగా మారాయి.

ప్రయాణికులు ఇబ్బందులు..

హైదరాబాద్ నుంచి బోథ్‌కు నడిచే రాత్రి బస్సు సర్వీసు నిలిపివేయడంతో బోథ్ నియోజకవర్గ ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఒకప్పుడు రాత్రి 9 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి, తెల్లవారుజామున 4 గంటలకు బోథ్ చేరుకునే బస్సు, ఇప్పుడు కేవలం నిర్మల్ వరకు మాత్రమే నడుస్తోంది. దీని వల్ల బోథ్‌కు వెళ్లే ప్రజలు నిర్మల్‌లో అర్ధరాత్రి దిగి, రాత్రంతా జాగారం చేయాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు.

పట్టించుకోని అధికారులు..

ఈ సమస్యపై పలుమార్లు బోథ్ మండలవాసులు నిరసనలు, ధర్నాలు నిర్వహించినా.. ఫలితం దక్కలేదు. గతంలో ఆందోళన నిర్వహిస్తే, అధికారులు తాత్కాలికంగా రెండు రోజులు బస్సు నడిపి చేతులు దులుపుకున్నారు. మళ్లీ బస్సు సర్వీస్‌ను నిలిపివేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల అవసరాలు వారికి కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా బోథ్‌కు బస్సును నడపాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సు పునరుద్ధరించాలి



హైదరాబాద్ నుంచి బోథ్ నియోజకవర్గ కేంద్రానికి బస్సును పునరుద్ధరించాలి. హైదరాబాద్ నుంచి బోథ్‌కు బస్సు లేకపోవడంతో రాత్రి వేళల్లో బోథ్ ప్రాంతవాసులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. విద్యార్థులు, హైదరాబాద్‌కు పని నిమిత్తం వెళ్లి రావడానికి ఇబ్బంది పడుతున్నారు.

– మల్లెపూల శివారెడ్డి, బోథ్

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ హసీబుల్లా

ఆదిలాబాద్‌టౌన్: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్‌క్రైం డీఎస్పీ హసీబుల్లా అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల, లారీ ఓనర్స్ సంఘ భవనంలో వేర్వేరుగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీఏ ఈ–చలాన్ ఫ్రాడ్, ఫేక్ ప్రొఫైల్ స్కామ్, కస్టమర్ సర్వీస్, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, లారీ ఓనర్స్ అధ్యక్షుడు జైసింగ్, సిబ్బంది సురేందర్, సంతోష్, అహ్మద్ పాల్గొన్నారు.

పాఠశాల బస్సుకు తప్పిన ప్రమాదం

బజార్‌హత్నూర్: ఇచ్చోడ పట్టణంలోని ఎస్ఆర్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు బుధవారం సాయంత్రం మండలంలో జల్లుగూడ గ్రామ సమీపంలో భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డుపై వస్తుండగా బస్సు రోడ్డు పక్కకు దిగబడింది. డ్రైవర్ చాకచక్యంతో తృటిలో ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 20 మంది విద్యార్థులు ఉన్నారు. బస్సును సమీప గ్రామస్తుల సహకారంతో రోడ్డుపైకి తీసుకువచ్చారు.

విద్యార్థులకు షూ పంపిణీ

సాత్నాల: మండలంలోని మెడిగూడ ప్రాథమిక పాఠశాలలో క్లైం వెంకట్ రెడ్డి 102 విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు పాఠశాలకు పాదరక్షలు లేకుండా గమనించానని, తన భాగస్వామి జీవితతో కలిసి విద్యార్థులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.

పర్యావరణ హిత్ -డీజే ముక్త్



గేర్జంలో భజన సంకీర్తనలతో శోభాయాత్ర

ఇచ్చోడ: వినాయక ఉత్సవాలు అంబరాన్ని తాకుతున్నాయి. వినాయక నిమజ్జనంలో హోరెత్తించే డీజేలతో గుండెలు అదిరేలా బ్యాండు బాజాలతో శబ్దాలు ఇబ్బందిగా మారుతున్నాయి. అయితే పర్యావరణ హిత్.. డీజే ముక్త్ అనే నినాదంతో కొన్ని గ్రామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం ఇచ్చోడ మండల కేంద్రంలో అయప్ప ఆలయంలో ప్రతిష్ఠాపించిన వినాయక నిమజ్జనం వార్‌కారీ సంప్రదాయ పద్ధతిలో నిమజ్జనం చేశారు. మండలంలోని గేర్జం గ్రామంలో మంగళవారం అదే నినాదంతో భజన సంకీర్తనలతో యువత సంప్రదాయ నృత్యం చేస్తూ.. వినాయక నిమజ్జనం చేసి ఆదర్శంగా నిలిచారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



గర్భిణులకు స్కానింగ్ చేస్తున్న వైద్యులు

నార్నూర్: గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు అన్నా రు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆ సుపత్రిలో రిమ్స్ ప్రత్యేక వైద్య నిపుణులు విక్రమ్ ఆధ్వర్యంలో గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు చేశా రు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణ నెలకొందన్నారు. గ్రామీణ క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ చౌ హన్ చరందాస్, సత్తమ్మ, ఫార్మసిస్టు విలాస్, తదితరులు పాల్గొన్నారు.

కరంజిలో వైద్య శిబిరం

భీంపూర్: మండలంలోని అర్లి, అంతర్గంద్, భీంపూర్, ధనోర, కరంజి, గిర్గాం గ్రామాల్లో బుధవారం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్, విస్తరణాధికారి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'నష్టపోయిన రైతులను ఆదుకుంటాం'



పంటలను పరిశీలిస్తున్న వేణుగోపాలాచారి

తలమడుగు: భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండలంలోని రుయ్యాడి, కజ్జర్ల, గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు 11వేల ఎకరాల్లో పంట నష్టపోవడం జరిగిందన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, శశికాంత్, గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, కమలాకర్, వెంకన్న యాదవ్, రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్, పూర్ణచందర్, తిరుపతి, పోశెట్టి, లోక ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

మండలాల్లో భారీ వర్షం



తాంసిలో కురుస్తున్న వర్షం

తాంసి: మండలంలో బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా మండలంలోని తాంసి, కప్పర్ల, వడ్డాడి, గిరిగాం, అంబుగాం, పాలోది, హస్నాపూర్, పొన్నారి, సావర్గాం, జామిడి గ్రామాల్లో వర్షం కురిసింది. ఇప్పటికే వరుసగా కురుస్తున్న వర్షాలకు పత్తి చేలలో వర్షపునీరు నిలవడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీట మునిగిన తొమ్మిదోవ వార్డు

జైనథ్ : మండలంలో బుధవారం మధ్యాహ్నం నుంచి ఏకతాటిగా కురుస్తున్న వర్షానికి కాలనీల్లో, చేలల్లో వరద నీరు చేరింది. కాగా మండల కేంద్రంలోని 9వ వార్డులో డ్రెయినేజీ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై ఏరులై పారింది. వరదనీరు ఇళ్లలోకి చేరుతుందని కాలనీవాసులు వాపోతున్నారు.

చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామ సమీపంలో గల చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ డిమాండ్ చేశారు. బుధవారం చెంచులతో కలిసి తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా కనీస సౌకర్యాలకు నోచుకోకుండా చెట్ల కింద గుడారాల్లో జీవనం సాగిస్తున్నారని, ఇకనైన ప్రజా ప్రభుత్వంలో వీరికి ఇళ్లు నిర్మించి న్యాయం చేయాలని కోరారు. ఇందులో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, చెంచులు పూజిత, రజిత ఉన్నారు.

నేడు ఉత్తమ టీచర్లకు సన్మానం

- డీఈవో పరిధిలో 72 మందికి.. ఐటీడీఏ పరిధిలో ఐదుగురికి..

ఆదిలాబాద్‌టౌన్: గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు గురువారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్య శాఖ అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. డీఈవో పరిధిలో పనిచేస్తున్న 72 మందికి, ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేయనున్నట్లు వివరించారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

స్కూల్ అసిస్టెంట్లు..

బి.జయసుధ	రణదీవెనగర్
ప్రశాంత్ బోయర్	(గెజిటెడ్ నం.1)
కె.శీతల్	(యూపీఎస్, ఖానాపూర్)
డి.గోదావరి	భీంసరి
ఆర్.రీమా	లాండసాంగ్వి
ఎస్.సుదర్శన్	మావల
బి.మధు	మావల
పి.ప్రతాప్	వాఘాపూర్
బి.రాంచందర్	భాది
ఎం.లక్ష్మారెడ్డి	బోథ్
ఎం.భూమేష్	బోథ్
శ్రీనివాస్	సోనాల
ఎంఏ రహీమ్	లక్ష్మీపూర్
సంతోష్ కుమార్	మామిడిగూడ(ఆర్)
హన్మండ్లు	ధనోర
పి.సురేందర్	వడూర్
వై.సంతోష్	కప్పర్ల
శిరిష	పొన్నారి
వి.రాజేందర్	తలమడుగు
హేమ్‌రాజ్	తోషం
సోనేరావు	మన్నూర్
సంతోష్	సిరికొండ
రమేష్	పొన్న
మంగులాల్	బజార్‌హత్నూర్
బి.సునిత	బుగ్గారం(బి)
జె.సంతోష్	ఇంద్రవెల్లి
కె.సురేష్‌కుమార్	దేవాపూర్
ముఖ్తార్ అలీ	ఇచ్చోడ
ఆర్.సంతోష్	ఇచ్చోడ
కె.మోతిరాం	యేందా
ఎం.ధను	మాన్కాపూర్
సీహెచ్ సుభాష్	మాన్కాపూర్
జె.వీరేందర్	ఏహెచ్‌ఎస్, వడ్గాం
పీజీహెచ్‌ఎంలు..	
టి.సులోచన	భీంసరి
కె.మహాలక్ష్మి	సిర్సన్న
వెంకన్న	పొచ్చర
ఎస్.రమేష్ రెడ్డి	సాలేవాడ(కె)
పి.అనిత	నార్నూర్
పి.చంద్రకళ	నార్నూర్
పీఎస్ హెచ్‌ఎంలు..	
పి.సదానంద్	బేల
జె.మహేందర్	గిమ్మ
కె.జ్యోతి	కజ్జర్ల
మల్లేష్	ఇచ్చోడ
బి.రాజన్న	ఏహెచ్‌ఎస్, ఉట్నూర్
ఎస్జీటీలు..	
విజయభారతి	(యూపీఎస్ ఎస్జీటీఎస్, ఆదిలాబాద్)
వి.సుజాత	(యాపల్‌గూడ
పి.జగదీశ్వర్	బట్టిసావర్గాం
జి.ప్రహ్లాద్	అశోక్‌నగర్
టి.సంధ్యరాణి	నిగిని
అనూష	బంజారతాండ
బి.కైలాష్	దీపాయిగూడ
ఎం.గంగాధర్	అంకోలి
శివన్న	ఆకుర్ల
ఎం.ఇస్తారి	ఆకుర్ల
వికేష్ కుమార్	ముక్తాపూర్
జి.రవిందర్	పిప్పల్‌కోటి
జి.భారతి	భీంపూర్
ఎస్.కవిత	తాంసి(బి)
వై.రవిందర్ రెడ్డి	గిరిగాం
కె.నాగేశ్వర్‌రావు	రుయ్యాడి
ఎం.రాజ్‌కుమార్	డొంగ్రగావ్
జ్ఞానోబా	ఇస్లాంనగర్
చంద్రకాంత్‌బాబు	సర్పంచ్‌గూడ
ఆత్మారాం	మోర్ఖండి
బి.సురేందర్‌రెడ్డి	పిప్రి
సంతోష్‌కుమార్	తేజాపూర్
లీలావతి	బుగ్గారం(బి)
కె.మారుతి	భీంజితండా
రాజ్‌కుమార్	తాంద్రబాబాపూర్
ఆర్.రాజేందర్	వదోని
అవినాష్	కుండీ
రవీందర్	కాంపూర్
బి.ఆత్మారాం	టీడబ్ల్యూపీఎస్, చిత్రుగూడ
ఎల్.రాము పీజీటీ	మోడల్‌స్కూల్, జైనథ్

లంబోదరా.. ఆరగించవయ్యా



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: వినాయక చవితి మొదలుకొని భక్తులు గణపయ్యకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఒక్కో రోజు ఒక్కో రకంగా ఆది దేవుడిని కొలుస్తున్నారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో భగత్‌గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మంగళవారం రాత్రి 54 రకాల నైవేద్యాలను సమర్పించారు. మా నైవేద్యాలను స్వీకరించి చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహామూర్తుల వద్ద ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని కుమార్ పేట్, సంజయ్ నగర్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయక మూర్తుల వద్ద హారతినిచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. యువత ఆనందోత్సాహాల నడుమ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. దినేష్ మటోలియా, ఆదిత్య ఖండేశ్కర్, లాలా మున్నా పాల్గొన్నారు.

గణపతి దీక్షాధారణ స్వీకరించడం అభినందనీయం



నైవేద్యంగా సమర్పించిన 54 రకాల వంటకాలు

ఆదిలాబాద్: జిల్లాలో మొదటిసారిగా గణపతి దీక్షాధారణ స్వీకరించడం అభినందనీయమనీ మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో గణపతి దీక్షాధారులకు బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం స్వాముల ఆశీర్వచనాలు స్వీకరించారు. రానున్న రోజుల్లో మరింత మంది దీక్షలు స్వీకరించాలని ఆకాంక్షించారు.

జైనథ్ : మండలంలోని అడ గ్రామంలో మంగళవారం రాత్రి నిర్వహించిన వినాయకుని నిమజ్జన శోభాయాత్రలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి విఘ్నాలు రావద్దని విఘ్నేశ్వరుని పూజించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో కోరారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- విజృంభిస్తున్న విషజ్వరాలు
- పట్టించుకోని అధికారులు



ఎంపీడీవో కార్యాలయం వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు

నార్నూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు విష జ్వరాల భారిన పడుతున్నారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారించాల్సిన అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ సంఖ్య ప్రతీ రోజు పెరుగుతోంది. కార్యాలయాల్లో ప్రతిరోజు సమీక్ష సమావేశాలకే పరిమితం అవుతున్నారు. ఎక్కడ చూసినా.. చెత్తాచెదారం దర్శనమిస్తోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, శానిటేషన్‌పై దృష్టి సారించాల్సిన పంచాయతీ కార్యదర్శులు నిధులు లేవనే సాకుతో పట్టించుకోవడం లేదు. వీధి లైట్లు లేక ప్రజలు అంధకారంలో ఉంటున్నారు. రాత్రి పూట ఇంటి నుంచి బయటి వెళ్లేందుకు జంకుతున్నారు. పాములు, తేళ్ల వంటి విష పురుగులతో భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పారిశుద్ధ్యం, శానిటేషన్‌పై ప్రత్యేక దష్టి సారించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.